# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 124 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 4 జనవరి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## సర్కార్ నిర్లక్ష్యంతో ఎక్కడి పనులు అక్కడే

**జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు**

**హైదరాబాద్, జనవరి 3 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.

# కొండగట్టు అంజన్న సేవలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



జగిత్యాల, జనవరి 3 (నమస్తే ఉదయం)ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.5.19 కోట్ల టీటీడీ నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం నాచుపల్లి శివారులోని బృందావనం రిసార్ట్స్‌లో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితోనూ సమావేశం అవుతారు. సమావేశాల తర్వాత పవన్ కల్యాణ్ హైదరాబాద్ తిరుగుప్రయాణం కానున్నారు. కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని పవన్ కళ్యాణ్ ఇలవేల్పుగా భక్తితో కొలుస్తారు. ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత కొండగట్టు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు, అర్చకులతో మాట్లాడినప్పుడు కొండగట్టు క్షేత్రానికి సుదూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులు పడుతున్న ఇబ్బందులు దృష్టికి వచ్చాయి. దీక్ష విరమణ మండపం, విశ్రాంతి గదులతో కూడిన సత్రం అవసరమని అధికారులు, అర్చకులు కోరారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో వీటి నిర్మాణానికి పవన్ కళ్యాణ్ ప్రతిపాదనలు చేశారు. ఇదే అంశాన్ని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడితో చర్చించారు. ఈ క్రమంలో కొండగట్టు అభివృద్ధి పనులకు రూ.35.19 కోట్ల మంజూరుకు టీటీడీ అంగీకారం తెలిపింది. ఈ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపడతారు.

# గోదావరి జలాలు తాకట్టు పెట్టిన కెసిఆర్

**మిగులు జలాలపై కెసిఆర్ హామీతోనే బనకచర్ల**

**జలశక్తి శాఖ సమావేశంలోనే కెసిఆర్ సలహా**

**అపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనూ కృష్ణా జలాలపై రాజీ**

**అసెంబ్లీలో బండారం బయటపడుతుందనే ముఖం చాటేసిన నేతలు**

**'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో సిఎం రేవంత్**

**పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు**

**అనుమతులు కోరుతూ అసెంబ్లీ తీర్మానం**

**హైదరాబాద్, జనవరి 3 (నమస్తే ఉదయం)**

ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతూ.. సభకు వచ్చి కేసీఆర్ తన దగ్గర ఉన్న సమాచారం ఇస్తారనుకున్నామని.. సూచనలు ఇస్తే తీసుకుందామనుకున్నమన్నారు. కృష్ణా నీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై ఒక రోజు చర్చ పెడదామనుకున్నామంటూ చెప్పుకొచ్చారు.

"రెండేళ్లుగా ప్రతిపక్ష నేత సభకు రావడం లేదు. సభకు వచ్చి మీ అనుభవాలు మాతో పంచుకోవాలని నేను పదేపదే కేసీఆర్‌ను కోరుతున్నా.. గతంలో జానారెడ్డి, భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించమని కోరా. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారు. బహిరంగ సభల్లో మాట్లాడడం కాదు.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దాం. కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని మేము అడగలేదు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్ అడిగారు. అందుకే అసెంబ్లీ పెట్టి చర్చింస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

"కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదు. హరీష్ రావుకు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇచ్చారు. అయినా మేము సభకు రామని వెళ్లిపోయారు. మీరు సభ పెట్టండి మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు ,తొలు తీస్తామని ఒకరు మాట్లాడారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఊడదీయాలో ప్రజలు తేల్చుకునేవారు." అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు.

"బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం కృష్ణాజలాల్లో 75 శాతం నీటిలభ్యత అంచనాల ప్రకారం మొత్తం 2130 టీఎంసీల నీటిని కేటాయించారు. ఇందులో ..మిగతా 2లో



## కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సమయంలో**

**లాబీల్లో తిరిగిన ఎమ్మెల్యేలు**

**కీలక అంశంపై ప్రజెంటేషన్ ఇస్తుంటే ఇలా వ్యవహరించడం**

**సరైనది కాదన్న సీఎం**

**అధికార పార్టీ ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో**

**ఉండాలన్న ముఖ్యమంత్రి**

**హైదరాబాద్, జనవరి 3 (నమస్తే ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ్యుల పట్ల సీరియస్ అయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సమయంలో కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో 'నీళ్లు-నిజాలు'పై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమయంలో కొందరు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరిగారు. ప్రభుత్వం ఒక కీలక అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తుంటే ఎమ్మెల్యేలు సభలో లేకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలా వ్యవహరిస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతింటుందని అన్నారు. ప్రజలు సమావేశాలను గమనిస్తుంటారని, కాబట్టి ఎమ్మెల్యేలు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ..మిగతా 2లో



## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

**అర్హులందరికీ గృహ జ్యోతి వర్తింపు**

**అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 3 (నమస్తే ఉదయం)**

పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ..మిగతా 2లో

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

## సవరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ... ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 3 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడానికి చట్టపరంగా అర్హత సాధించారు. ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి , రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతించారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీయాల్లో నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



# కూనంనేని క్షమాపణలు చెప్పాలి



## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 3 (నమస్తే ఉదయం)**

మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.



# గోదావరి జలాలు తాకట్టు పెట్టిన కెసిఆర్

మొదటి పేజీ తరువాయి...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీలు, మహారాష్ట్రకు 585 టీఎంసీలు, కర్ణాటకకు 811 టీఎంసీలు.. కేటాయించారు. పునర్విభజన చట్టం ప్రకారం నీటి కేటాయింపులు చేసుకోవాల్సి ఉండేది. నికర జలాలు, మిగులు జలాల వేర్వేరుగా నీటి కేటాయింపులు జరిపారు. కృష్ణా నదిపై ఉన్న వివిధ రాష్ట్రాల ఫిర్యాదుల కారణంగా 2004 ఫిబ్రవరి 2వ తేదీన అప్పటి కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఏర్పాటుచేసింది.

..బచావత్ ట్రిబ్యునల్ పంపిణీచేసిన 2130 టీఎంసీల నీటి కేటాయింపులను కొనసాగిస్తూనే, అదనపు నీటి లభ్యత అంచనాలతో 2578 టీఎంసీల నీటిని బచావత్ ట్రిబ్యునల్ కృష్ణా పరివాహకంలో ఉన్న రాష్ట్రాలకు పంపిణీచేసింది. దీని ప్రకారం మహారాష్ట్రకు 666 టీఎంసీలు, కర్ణాటకకు 907 టీఎంసీలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1005 టీఎంసీల నీటి వాటాలు కేటాయించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ, ఏపీ మధ్య నీటి వాటాల పంపిణీ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం ఇదే బ్రిజేష్



కుమార్‌ట్రిబ్యునల్‌కు (ఖజెఖ2) అప్పగించింది. ఉమ్మడి రాష్ట్రంలో అనుమతులు ఇచ్చిన ప్రాజెక్టులను కొనసాగించుకోవచ్చని పునర్విభజన చట్టంలో ఉంది.

..ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే అప్పటి ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో వీలైనన్ని సాగునీటి ప్రాజెక్టులు మంజూరు చేసింది. 2005 నుంచి 2014 నాటికే కృష్ణా బేసిన్‌లో ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, డిండి, మక్తల్ నారాయణపేట కొడంగల్, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు చేపట్టింది. 2014లో అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ఈ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాల్సిందిపోయి అసంపూర్తిగా వదిలేసింది. 490 టీఎంసీలు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు కేటాయిస్తే.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకా కేసీఆర్, హరీష్ రావు బాధ్యతలు చేపట్టాక తెలంగాణ ప్రజలకు మరణ శాసనం రాశారు. 2015 జూన్‌లో జరిగిన కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో 299 టీఎంసీలకు అంగీకరించారు. ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీలల్లో తెలంగాణకు 490 టీఎంసీలు అడగాల్సిందిపోయి 299 టీఎంసీలకు ఒప్పుకుని సంతకం పెట్టారు. .21.09.2016 న జరిగిన అపెక్స్ మీటింగ్ లోనూ మనకు 299 టీఎంసీలు చాలు అని కేసీఆర్ తాత్కాలిక నీటి వాటాలకు ఒప్పుకొని వచ్చారు. 06.10.2020లో జరిగిన రెండో అపెక్స్ మీటింగ్‌లోనూ ఈ కేటాయింపులే కొనసాగించండి.. అని శాశ్వతంగా ఒప్పుకొని వచ్చారు. కృష్ణా జలాలపై బహిరంగ సభలు కాదు.. సభలోనే చర్చించాలని మేం కేసీఆర్, హరీష్ ను ఆహ్వానించాం. పదేళ్లు కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోయేందుకు సహకరించి తెలంగాణకు తీరని అన్యాయం చేశారు. వివరాలతో సభలో చర్చిద్దామంటే సభకు రాకుండా వెళ్లిపోయారు." రేవంత్ పేర్కొన్నారు.

## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్దరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం

మొదటి పేజీ తరువాయి...

సూచించారు. ఎమ్మెల్యేలు సభలో లేకపోవడం పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలపై చర్చ జరుగుతున్నప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని సూచించారు. ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని కాంగ్రెస్ విప్‌లను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకోవాలని హితవు పలికారు.




గ్రేటర్ కమిషనర్ కు పూల మొక్క అందజేస్తున్న ఉప్పల్ నాయకులు

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి: కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ మందుమూల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, జనవరి 3(నమస్తే ఉదయం) ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి కలిసి కోరారు. శనివారం పరమేశ్వర్ రెడ్డి కమీషనర్ కర్ణన్ కలిసి నూతన సంవత్సర ఆకాంక్షలు తెలిపారు ఉప్పల్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులు కావాల్సిన నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కమిషనర్ కర్ణన్ వినతిపత్రం అందజేశారు పెండింగ్ లో ఉన్న పనులు సైతం పూర్తిచేసే అందుకు కూడా కావాల్సిన నిధులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.





## విద్యుత్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, ఇంచార్జ్ ఎస్ ఏ ఓ కొండారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యుత్ ఉద్యోగుల 1104 యూనియన్ నాయకులు

మెహదీపట్నం, జనవరి 3(నమస్తే ఉదయం) నూతన సంవత్సరం 2026 పురస్కరించుకొని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఎస్ఇ శ్రీరామ్మోహన్, ఇంచార్జ్ ఎస్ ఏ ఓ కొండా రెడ్డిలను కలిసి 1104 విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో సంఘం ప్రతినిధులు లక్ష్మీనారాయణ గౌడ్, బాబురావు ల నేతృత్వంలో ఉద్యోగ సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎస్ ఇ శ్రీరామ్ మోహన్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టి.ఆర్. వి.కె.ఎస్ నాయకులు

## రాజేంద్రనగర్ విద్యుత్ ఎస్ఇ శ్రీరామ్మోహన్, డి ఈ రత్నాకర్ రావులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ వికెఎస్ నాయకులు

రాజేంద్రనగర్, జనవరి 3 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ శ్రీరామ్మోహన్, డివిజన్ డి ఈ రత్నాకర్ రావు లకు నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మెహదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల ఎస్సీ కార్యాలయం, శివరాంపల్లి లోని విద్యుత్ డి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు శంకర్ రావు, సురేష్, రాజు, అర్జున్ ల ఆధ్వర్యంలో కలిసి అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.



డి ఈ రత్నాకర్ రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యుత్తు ఉద్యోగుల సంఘం నాయకులు

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టులా

### రంగారెడ్డి జిల్లా ఏఐటిసియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి విమర్శించారు



రాజేంద్రనగర్, జనవరి 3 (నమస్తే ఉదయం)తెలంగాణ ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్(ఎఐటియుసి) రాష్ట్ర కమిటీ చలో అసెంబ్లీ పిలుపునివ్వటంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ని ఉదయం5 గంటలకే ముందస్తు అరెస్టు చేసి మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నిరసన తెలుపుకోవడానికి స్వేచ్ఛ సౌకర్యం కల్పిస్తున్నామని చెపుతూనే నిర్బంధాలు విధించడం దారుణం అని జైపాల్ రెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే రెండు సంవత్సరాలు పూర్తయిన ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు లు ఇస్తామని చెప్పడం జరిగింది. నేటి వరకు కూడా రాష్ట్రంలోని ఒక ఆటో డ్రైవర్ కు అమలు చేయలేదన్నారు.రాష్ట్రంలోనీ ఆటో , రవాణా రంగా కార్మికులకు (డ్రైవర్స్) సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలన్నారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి.ఆటో డ్రైవర్లకు 50 సంవత్సరాలు నిండిన వారందరికీ వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలన్నారు.ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి మాటలను నిలబెట్టుకోవాలని డిమాండ్ జైపాల్ రెడ్డి మాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు తమ నాయకుడు జైపాల్ రెడ్డి ని ముందస్తు అరెస్టు చేశారని సమాచారం తెలుసుకొని మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ కు డ్రైవర్ల అందరూ చేరుకుని వెంటనే విడిచి పెట్టాలని డిమాండ్ చేయటంతో పోలీసులు మధ్యాహ్నం 2 గంటలకు సొంత పూచికతపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అంజి, మహేష్ యాదవ్, నిరంజన్, మాధవులు, రాజు, గోపాల్, రాజేష్, వెంకటేష్, సిద్దులు, ఇతరులు పాల్గొన్నారు.





సోయాబిన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేస్తున్న రైతులు

## సోయాబిన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3(నమస్తే ఉదయం ) అదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ పంట వేసిన రైతులు శనివారం హైదరాబాద్ లోని హాఖ కార్యాలయంలో మార్కుఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి లను కలిసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లాలో ఖరీఫ్ లో రైతులు సాగుచేసిన సోయాబిన్ పంటను కొనుగోలు చేసేవిదంగా చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ తో కమిటీ వేసి రైతులకు న్యాయమైన మద్దతు ధర అందించే విదంగా ప్రయత్నం చేస్తామని హామీచ్చారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో నాఫెడ్ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనున్న మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేపిస్తామని లేదా రైతుల పంట నాణ్యతను బట్టి మద్దతు ధర తక్కువగా ఉంటే రిమేనింగ్ బ్యాలెన్స్ ను కలిపి ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో రైతు స్వరాజ్య అధ్యక్షులు బొర్రన్న,డిసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఉన్నారు.



## రామంతపూర్ పెద్ద చెరువును సుందరీకరిస్తా: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( హబ్సిగూడ డివిజన్ ) జనవరి 03 ( నమస్తే ఉదయం ):- రామంతపూర్ పెద్ద చెరువును సుందరీకరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులను 1 కోటి.60 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన పనులను స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.

## బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా పనిచేయాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






రంగా రెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 3(నమస్తే ఉదయం) బి.ఎల్.ఓ లు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలని,ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియనువేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిఅన్నారు. శనివారం రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికలఅధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాలకలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితాసవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. బి.ఎల్.ఓ కి ప్రతి రోజు 30%-%40 ఎంట్రీల లక్ష్యాన్నికేటాయించి, ప్రతి ఇంటి వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సందర్శనలునిర్వహించి, టార్గెట్ పూర్తి చేయాలని సూచించారు. సూపర్వైజర్లు కూడా ప్రతీరోజు ఇంటి ఇంటికి వెళ్లి ఫీల్డ్ సందర్శనలు నిర్వహిస్తూ ఎంట్రీలు పూర్తిచేయాలని సూచించారు.
ఏ.ఈ.ఆర్.ఓలు మరియు ఈ.ఆర్.ఓ లు స్పెషల్ ఇంటెన్సివ్‌రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, వేగంగా పూర్తి చేయాలనిసూచించారు. డెస్క్ వర్క్ ను సమాంతరంగా నిర్వహిస్తూ డేటా సరిగా ఎంటర్‌అయ్యేలా చూసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిమాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీతగడువు లోగా పూర్తి చేస్తామని తెలిపారు. బీఎల్‌వోలు మరియు సూపర్‌వైజర్లతోక్షేత్ర స్థాయిలో ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, ఎన్నికల విభాగంఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 3 (నమస్తే ఉదయం) మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ గౌతమ్ నగర్ డివిజన్లకు చెందిన వారు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారి దరఖాస్తును పరిశీలించిన అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మొత్తం 4,55,000 రూపాయలు మంజూరు కాగా, ఆ మంజూరైన చెక్కులను మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారులకు తన చేతుల మీదుగాఅందజేశారు.లబ్ధిదారుల వివరాలు వరుసగా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ వాసులు నర్సింగరావు 26,500 రూపాయల, అరుణ భవాని 33000 కిరణ్ కుమార్ 60వేలు మనిషా 15వేలు నవీన్ కుమార్ 55500 రూపాయలు మనిత 45వేల రూపాయలు,గౌతమ్ నగర్ డివిజన్ వాసులు యమునా రాణి రూ.60 వేల రూపాయలు, నతానియల్ .60వేల రూపాయల,అమృత వర్షిని లక్ష రూపాయలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సలు భారంగా మారుతున్న నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా




ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, జెవిసి వెంకన్న, మురుగేష్, పాండు యాదవ్, చిన్న యాదవ్, కేబుల్ రమేష్, బైరు అనిల్, మల్లేష్ యాదవ్,సూర్య ప్రకాష్, సంజీవ, శ్రీధర్, జంగరాజు , వెంకటేష్ నర్సింగ్ రావు నర్సింగ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధి కృషి చేస్తా: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి


### శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ప్రధాన ముఖ ద్వారం ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### ముఖద్వారం నిర్మించిన గడేకర్ల జీవేశ్వర్, శారదమ్మ కుటుంబ సభ్యులు





గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి3(నమస్తే ఉదయం) నడిగడ్డ ఇలవేల్పు జమ్మిచేడులోని శ్రీజమ్ములమ్మ పరుశరామ స్వామి ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. గద్వాల పట్టణ పరిధిలోని జమ్మిచేడులోగల శ్రీజమ్ములమ్మ పరుశరాముని స్వామి ఆలయాన్ని శనివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి దాతలు గడేకర్ల జీవేశ్వర్, గంగాధర్ గౌడ్ లు తమ సొంత నిధులతో నిర్మించిన ఆలయ ప్రధాన ముఖద్వారానికి ఏర్పాటు చేసిన శ్రీ జమ్ములమ్మ అమ్మవారి విగ్రహాన్ని, మండపానికి గద్వాల ఎమ్మెల్యే పూజలు చేసి ప్రారంభించారు. గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ జి.వేణుగోపాల్ సోదరుడు జీవీశ్వర్ శారదమ్మ దంపతుల సంతానం జి.సురేఖ, జి.అనితల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయ ప్రధాన ముఖద్వారానికి గద్వాల ఎమ్మెల్యే పూజలు నిర్వహించి, ప్రారంభించారు.అనంతరం ధాతల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులకు భూమి పూజచేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ...నడిగడ్డ ఇలవేల్పు శ్రీ జమ్ములమ్మ పరుశరామ స్వామి దేవస్థాన అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఆలయ అభివృధి కోసం ధాతల ద్వారా, ప్రభుత్వం ద్వారా కావలసిన అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి కృషిచేస్తానని తెలిపారు.ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. పలువురు దాతలు కూడా ముందుకు వచ్చి ఆలయాల అభివృద్ధికి సాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాములు, ఈఓ పురేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ వేణుగోపాల్, జి సత్యనారాయణ,ఆలయం కమిటీ డైరెక్టర్స్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సాకేత్ ను సన్మానిస్తున్న సర్పంచ్ రామకృష్ణ

## తైక్వాండోలో నెల్లుట్ల విద్యార్థికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

### సన్మానం చేసిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 03(నమస్తే ఉదయం): జనగామ జిల్లా, నెల్లుట్ల గ్రామానికి చెందిన కీర్తి శేషులు బోజ్జం కుమార్ కుమారుడు, లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్, అసోసియేట్ ఎన్సీసీ అధికారి (ఏఎన్ఓ) జాతీయ స్థాయి తైక్వాండో ఈవెంట్‌లో విశేష ప్రతిభ కనబరిచి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. 10 రాష్ట్రాల నుంచి 927 మంది పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, ఆయన భాగస్వామ్యంతో 8,55,460 రౌండ్‌హౌస్ కిక్స్ పూర్తి చేయడం ద్వారా ఈ ఘనత సాధించారు. ఈ విజయానికి గుర్తింపుగా శనివారం నర్సింగ రామకృష్ణ గారు, లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్‌ను ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు బొజ్జం సునీత ప్రభాకర్ , కొత్త కొత్తకొండ గంగాధర్, గౌరిగి రాజు, బొజ్జం లక్ష్మణ్, గొంగళ్ళ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




సాకేత్ ను సన్మానిస్తున్న డీసీపీ

## జనగాం జిల్లా తైక్వాండో విద్యార్థికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

### డీసీపీ-సీఐల ప్రశంసలు

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి (నమస్తే ఉదయం): జిల్లాలోని లింగాలఘనపూర్ మండలం, నెల్లుట్ల గ్రామానికి చెందిన కీర్తి శేషులు బోజ్జం కుమార్ కుమారుడు, లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్, అసోసియేట్ ఎన్సీసీ అధికారి (ఏఎన్ఓ) జాతీయ స్థాయి తైక్వాండో ఈవెంట్‌లో విశేష ప్రతిభ కనబరిచి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. 10 రాష్ట్రాల నుంచి 927 మంది పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, ఆయన భాగస్వామ్యంతో 8,55,460 రౌండ్‌హౌస్ కిక్స్ పూర్తి చేయడం ద్వారా ఈ ఘనత సాధించారు. ఈ విజయానికి గుర్తింపుగా శనివారం డీసీపీ రాజా మహేంద్ర నాయక్, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు, లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్‌ను ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కఠినమైన శిక్షణ, నిరంతర కృషితో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తున్న కోచ్ అబ్బాస్‌ను డీసీపీ రాజా మహేంద్ర నాయక్, సీఐ సత్యనారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం జనగామ యువతకు క్రీడలు, జాతీయ సేవ పట్ల మరింత ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు అబ్బాస్, అజహారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ బాధితులకు ఊరట రూ. 2.46 లక్షలు రికవరీ చేసిన గద్వాల్ పోలీసులు

### సత్వర చర్యతో నమ్మకం పెంచిన పోలీస్ యంత్రాంగం - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 3 (నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల్ జిల్లాలో సైబర్ మోసాలకు గురైన బాధితులకు పోలీసులు అందించిన సత్వర సహాయం పెద్ద ఉపశమనంగా మారింది. కోర్టుల ఆదేశాలు, బ్యాంకింగ్ వ్యవస్థల సమన్వయంతో మొత్తం రూ.2.46 లక్షలు రికవరీ చేసి బాధితులకు రిఫండ్ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., తెలిపారు.మల్దకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ కేసులో బాధితురాలు కోల్పోయిన రూ.1.80 లక్షల్లో రూ.1 లక్షను విజయవంతంగా రికవరీ చేసి రిఫండ్ చేయించారు. ఈ కేసులో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, గద్వాల్ న్యాయమూర్తి ఎన్.వి.హెచ్. పూజిత రిఫండ్ ఆర్డర్ జారీ చేశారు. అలాగే కలుగోట్ల గ్రామానికి చెందిన వ్యక్తి సైబర్ మోసానికి గురై రూ.1.90 లక్షలు కోల్పోగా, ఆలస్యంగా ఫిర్యాదు చేసినప్పటికీ రూ.56 వేలును రికవరీ చేసి రిఫండ్ చేయడం జరిగింది. ఈ కేసులో జూనియర్ సివిల్ జడ్జ్, అలంపూర్ కోర్టు న్యాయమూర్తి గౌరవ ఆర్.వి.ఎస్.ఎస్. మిథున్ తేజ ఆదేశాలు జారీ చేశారు.తుమ్మల చెరువుకు చెందిన మరో బాధితుడు ఏపీకే ఫైల్‌ను టచ్ చేయడంతో రూ.90 వేలును కోల్పోగా, వెంటనే గట్టు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మొత్తం నగదు పూర్తిగా రిఫండ్ అయ్యింది. ఈ కేసులో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి గౌరవ ధరావత్ ఉదయ నాయక్ రిఫండ్ ఆర్డర్ జారీ చేశారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు వెంటనే ఫిర్యాదు చేస్తే న్యాయం సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సమయోచిత స్పందన, కోర్టుల సహకారం, పోలీస్ సమన్వయం కలిసి బాధితులకు వేగంగా న్యాయం అందించగలిగాయని అన్నారు. ఈ సందర్భంగా బాధితులు జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కేసుల్లో కీలక సేవలందించిన డి-4-సి సిబ్బంది రమేష్ ఆచారి, రియాజ్, మల్దకల్ సైబర్ వారియర్ అడ్డాకుల నవీన్, ఉండవల్లి సైబర్ వారియర్ రవి, గట్టు సైబర్ వారియర్ భీమేష్, గట్టు ఎస్ఐ కే.టి.మల్లేశ్‌లను జిల్లా ఎస్పీ



## వినాయక బార్‌లో దొంగతనం చేసిన నిందితుని అరెస్టు చేసిన జనగామ పోలీసులు

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 03(నమస్తే ఉదయం):జిల్లా కేంద్రం లో 1 జనవరి 2026 న వినాయక బార్ లో అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు బార్ వెనక డోర్ పగలగొట్టి బార్ లోకి వెళ్లి లిక్కర్ బాటిళ్ళు, కౌంటర్లో ఉన్న డబ్బులు దొంగిలించినారని ఫిర్యాదుదారుడు అయిన కొండం ప్రమోద్ రెడ్డి దరఖాస్తు ఇవ్వగా జనగామ ఎస్ఐ ఎం.భరత్ కేసు రిజిస్టర్ చేసి, శనివారం రోజున మధ్యాహ్నం 03.30 గంటలకు నిందితుడు అయినటువంటి అడ్డగట్ల జగదీష్ అలియాస్ సింగారెడ్డి జగదీష్ తండ్రి భాస్కర్ వయసు 25 సంవత్సరాలు కులం మాదిగ వృత్తి పెయింటింగ్ నివాసం దేశాయిపేట, చిన్న వడ్డేపల్లి చెరువు దగ్గర, వరంగల్ ను జనగామ చౌరస్తా వద్ద అరెస్ట్ చేసి నిందుతుడిని రిమాండ్ కు పంపారు.. నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై ఎం భరత్ కానిస్టేబుల్స్ కరుణాకర్, కృష్ణ, సాగర్, అనిల్ లను డీసీపీ రాజామహేంద్ర నాయక్ ఏసిపి పండరి చేతన్ లు అభినందించారు.

## గోనె సోలోమొన్ రాజుకు ఏదేని కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

### రెవరెండ్ డాక్టర్ కె మతానియేల్




బుద్వేల్, జనవరి 3 (నమస్తే ఉదయం) : తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టి యు సీ పి ఎ) ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గోనె సోలోమొన్ రాజు ను ఏదేని కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ కె నతానియేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. క్రైస్తవులను సంఘటిత పరిచి వారి హక్కుల కోసం పోరాడుతున్న సోలోమన్ రాజు ను గుర్తించి ముఖ్యమంత్రి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్లు, విశ్వాసుల తరపున కోరుతున్నామన్నారు.



## రవాణా శాఖ ఆధ్వర్యంలో లారీ, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 03(నమస్తే ఉదయం): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ( జనవరి 01 నుండి జనవరి31) లలో భాగంగా శనివారం జనగామ జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రవాణా శాఖ కార్యాలయం-జనగామ లో లారీ, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు హెల్త్ చెకప్, రక్త పరీక్షలు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనగామ రవాణా అధికారి, డిఎంహెచ్ఓ మల్లికార్జున్, జిల్లా ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్, ఏఎంవిఐ లు మహేష్ గౌడ్, కానిస్టేబుల్ వెంకటేష్, శ్వేత వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక రుగ్మతలు తొలగించేందుకు కృషి చేయాలి



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 3 (నమస్తే ఉదయం)విద్యార్థులకు విద్యా బోధనతోపాటు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతలను తొలగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ మహిళ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రిబాయి చిత్రపటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నేటికీ అక్కడక్కడ మహిళల పట్ల వివక్ష కొనసాగుతోందనీ పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్త్రీ విద్యకు కృషి చేయాలన్నారు. 19వ శతాబ్దంలో మన దేశంలో మహిళలకు చదువు నేర్పించేందుకు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మహాత్మా జ్యోతిరావు పూలే విశేష కృషి చేయగా, ఆయన సహకారంతో సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మహిళలకు మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యా బోధన చేశారన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళ ఉపాధ్యాయులు పుస్తకాల్లోని పాఠ్యాంశాలనే కాక విద్యార్థులకు సామాజిక అంశాల పట్ల కూడా అవగాహన కల్పించాలన్నారు. మన జిల్లాలో కొన్ని మారుమూల ప్రాంతాల్లో నేటికీ కొంతమంది బాల్యవివాహాలను చేస్తున్నారని, ఇతర రుగ్మతులను కూడా రూపుమాపేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. బాలికలు పదో తరగతి, ఇంటర్ తోనే చదువు మానకుండా ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. మన దేశంలో 50 శాతానికి పైగా మహిళ ఉపాధ్యాయులు ఉండడం మనకెంతో గర్వకారణమన్నారు. భవిష్యత్తులో దేశాభివృద్ధికీ కృషి చేసే భావి భారత పౌరులైన నేటి బాలలను ఉత్తములుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం ఎంపిక చేసిన 15 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, తదితరులు పాల్గొన్నారు..



అట వస్తువులు పంపిణి చేస్తున్న దృశ్యం

## సావిత్రి భాయి భాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణి

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 03(నమస్తే ఉదయం): సావిత్రి భాయి భాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 195 వ జయంతి సందర్భంగా జనగామ జెడ్పిఎస్ఎస్(గర్ల్స్) పాఠశాలలో శనివారం దాత చీర జగన్ డిప్యూటీ తహసీల్దార్ స్టేషన్ ఘనపూర్ సహకారం తో ఆట వస్తువులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు ఆటలల్లో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, మండల విద్యాధికారి శంకర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు వెనంనేని సునీల్ రావు, అబ్దుల్ గఫార్, శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాణిని ఉపాద్యాయులు అలియా, హిమబిందు, భగవాన్ రెడ్డి, షఫీ అహ్మద్, శ్రీనివాస్, విద్య, తాజుద్దీన్, శాంత, జ్యోతి, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## కడవెండిలో సిపిఐ పార్టీ ప్రచార జాత

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 03(నమస్తే ఉదయం): సిపిఐ పార్టీ ప్రచార జాత 100 సంవత్సరాల వార్షిక ఉత్సవాల సందర్భంగా శనివారం మండలంలో కడవెండి సీతారాంపురం ధర్మాపురం దేవరుప్పులలో గ్రామాలలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగింది. జీపు జాత ముగింపు సభ జనవరి 18వ తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఉన్నందున ఈ సభకు భారీగా ప్రజలు రావాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం చేశారు. ఈ జాత లో సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ఆకుల శ్రీనివాస్, పాతూరి సుగుణమ్మ, సొప్పరి సోమయ్య, బిల్లా తిరుపతిరెడ్డి, బెజగం ఎల్లయ్య, ఎడ్ల సోమనారాయణ, పెద్ధి యాదగిరి, పన్నీర్ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీ ముందు... మా కాలనీలు వద్దా!

### అపర్ణ హిల్ పార్క్ వాసులు ఆందోళన జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడి






జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న అపర్ణ అపార్ట్మెంట్ వాసులు... నిరసన తెలుపుతున్న అపర్ణ హిల్ పార్క్ వాసులకు నచ్చ చెప్తున్న చందానగర్ పోలీసులు.

శేరిలింగంపల్లి : జనవరి 3, (నమస్తే ఉదయం) బల్లులు గుడ్లు పెట్టని ఫ్యూచర్ సిటీ వేలకోట్ల రూపాయలు వెచ్చిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు నివాసముంటున్న కానీలకు కనీసం రోడ్డు సౌకర్యం కల్పించడంలేదని ప్రజలు అగ్రహారం వ్యక్తి చేస్తున్నారు. కోట్లాదిరూపాయలు ట్యాక్సులు చెల్లిస్తున్న కనీసం రోడ్లు ఏర్పాటులో నిర్లక్ష్యం వహించడంపై నిరసనకు దిగారు. ఫ్యూచర్ సిటీ తర్వాత ముందు మాకు రోడ్డు వేయండి ఏండ్లు గడుస్తున్న రోడ్డు పనులు పూర్తి చేయలేదంటూ కుటుంబాలతో కలిసి ర్యాలీ చేపట్టిన అపర్ణ హిల్ పార్క్ గ్రేటెడ్ కమ్యూనిటీ వాసులు నిరసనకు దిగారు. కోట్ల రూపాయలు పన్నులు కడుతున్నా కనీస వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు చందానగర్ లోని మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ అపర్ణ హిల్ పార్క్, అపర్ణ సిలికాన్, అపర్ణ గార్డెనియాల నివాసితులు శనివారం రోడ్డెక్కారు. తమ ఇండ్లకు వెళ్ళేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలతో కలిసి ర్యాలీగా రోడ్డుపైకి వస్తేన్నన మా బాధలు అర్థం చేసుకుంటారని వందలాది మందితో చందానగర్ జీహెచ్ఎంసి కార్యక్రమం వరకు ర్యాలీని నిర్వహించామన్నారు. 2023లో ఎమ్మెల్యే గాంధీ మా సమస్యను అసెంబ్లీలో చర్చించడంతో సమస్య తీరుతుంది అనుకున్నాం. కానీ ఆయన మరోసారి ఎమ్మెల్యేగా గెలిచాడే తప్ప మా రోడ్డు పురోగతి సాధించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసిన నేటి వరకు పనులు ప్రారంభక పోవడం విచారకరం అన్నారు. పంది సంవత్సరాల క్రితం ఉన్న రోడ్డు అలాగే ఉందని అప్పుడు పదుల సంఖ్యలో నివాసలుంటే నేడు వేల కుటుంబాలు వచ్చాయని వివరించారు. సుమారు ఐదు వేలుపై చిలుకు కుటుంబాలు ఉండగా కోట్ల రూపాయలు జీహెచ్ఎంసీకి ట్యాక్సులు చెల్లిస్తున్నామని చెప్పారు. అపర్ణా హైరెస్ అపార్ట్మెంట్ వాసులున్నారని మిగిలిన విల్లాలతోపాటు చిన్న చితక అపార్ట్మెంట్ చిన్న పాటి రోడ్లపైనే తిరుగుతున్నామని తెలిపారు. నిత్యం ట్రాఫిక్ ఇబ్బంది పడుతున్నామని అవెధన వ్యక్తి చేశారు. చేసినదానికి మరోసారి శంకుస్థాపన చేసి రోడ్డు పై ఏర్పడిన గుంతలను మూస్తూ ప్యాచ్ వర్క్ చేస్తున్నారంటూ మండి పడ్డారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలే ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు ప్రజాప్రతినిధులు మాత్రం మంచిగా ఉన్నారంటున్నారు. కోట్లలో పన్నులు చెల్లిస్తున్నాం. సరైన వస్తతులు కల్పించే బాధ్యత ప్రభుత్వం పై లేదా అంటూ ప్రశ్నించారు. గతుకుల రోడ్డుపై ప్రయాణించాలంటే భయంగా ఉందని, గర్భిణీలు ఈ రోడ్డు పై ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు పనులు పూర్తి చేసి మా ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నట్లు తెలిపారు. అధికారులు నాయకులు స్పందించి సమస్యను పరిష్కారించక పోతే నిరసలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ కాలనీకి వెళ్ళే రోడ్డు వైడింగ్ చేయాలని మియాపూర్ ఉప కమిషనర్ వినతిపత్రం అందించారు.

## ఘనంగా వర్కాల ఆర్థిక్ జన్మదిన వేడుకలు



రాజేంద్రనగర్, జనవరి 3,(నమస్తే ఉదయం) అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్ లో వర్కాల చందు, రాధిక దంపతుల చిన్న కుమారుడు వర్కాల ఆర్థిక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్థిక్ తల్లితండ్రులు కుమారుని చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ సందర్భంగా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నోజరుపుకోవాలని అష్టైశ్వర్యాలుఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తల్లిదండ్రులు నానమ్మ అమృతమ్మ ఆశీర్వదించారు. వేడుకలలో నానమ్మ అమృతమ్మ, అత్త సునిత, అన్నయ్య శ్రేయాన్, అల్లుడు విహాన్, కోడలు చ ఆధ్య లు పాల్గొని జన్మదినశుభాకాంక్షలు తెలిపారు.




## భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే: రెడ్డిపల్లి శ్రీనివాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 03 ( నమస్తే ఉదయం ):- తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివార తెలంగాణ జన సమితి మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో అల్వాల్ తెలంగాణ జన సమితి ఆఫీసు వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీలకు చదువు లేని కాలంలో తను చదువు నేర్చుకొని వితంతువులైన బ్రాహ్మణ స్త్రీలకు మొదట చదువు నేర్పిన భారతదేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచిపోయిందన్నారు. స్త్రీలందరికీ విద్య అవసరమని విద్యాలయాలు ఏర్పాటు చేసి విద్య నేర్పించడం తోపాటు ఆరోజు సమాజంలో ఉన్న స్త్రీ లపై ఉన్న వివక్షతల మీద అంటరానితనం మీద వాళ్ల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. వితంతు వివాహాలను చేయడం, బాల్యవివాహాలు అరికట్టడం, సమాజంలో పురుషులతోపాటు స్త్రీలు కూడా సమానమని సావిత్రిబాయి చాటి చెప్పారని అన్నారు. అప్పుడే సమాజంలో ఉన్న వివక్షత పోతుందని గట్టిగా నమ్మి పోరాడారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్, నరసింహ చారి, సురేష్ కుమార్, మురళి, ప్రభునాథ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రి బాయి పూలే కు నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్

## సావిత్రి బాయి జన్మదినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 03(నమస్తే ఉదయం): దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవం వేడుకులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్. సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని, కుల వివక్ష, లింగ వివక్షలను ఎదుర్కొని బాలికల విద్య కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే సమాజం ముందుకు సాగుతుందన్న దృఢ నమ్మకంతో ఆమె చేపట్టిన ఉద్యమం నేటి తరం మహిళలకు ఆదర్శమని తెలిపారు. సావిత్రి బాయి పూలే విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె బాటలో నడుస్తూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యా రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల లలో ఎక్కువ మంది బాలకలే ఉన్నారని వారి ఉన్నత మైన భవిష్యత్ కి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకి ధ్రువపత్రాలు, మోమేంటో ప్రధానం చేసారు. సన్మాన గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ, వారందిరి వద్ద విద్యానభ్యసించిన వారు ప్రత్యేకంగా బాలికలందరు జీవితంలో ఉన్నత విద్య అభ్యశించి వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేసే బాధ్యత వారిపై ఉందన్నారు. ప్రతీ బాలిక సమాజంలో తనకుతాను జీవించేలా మహిళా ఉపాధ్యాయులు కృషి చెయ్యాలి అన్నారు. విద్య లక్ష్యం స్వయంప్రతిపత్తి కావాలని అన్నారు. తదుపరి ఆయన సన్మాన గ్రహీతలకు శుభాకాంక్షలు, విద్యాశాఖకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏడి సత్యనారాయణ మూర్తి, డిసిఈబి సెక్రెటరీ చంద్రభాను, ఏఎంఓ శ్రీనివాస్, జిసిడిఓ శ్రీమతి గౌసియా బేగం, సీఎంఓ నాగరాజు, డిఎస్ఓ ఉపేందర్, పిఆర్టియూ జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.




## విద్యార్థులు క్రీడలలో రాణించడం వలన క్రీడా స్ఫూర్తి లభిస్తుంది:కౌకుంట్ల చంద్రా రెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాగారం డివిజన్ ) జనవరి 03 ( నమస్తే ఉదయం ):- విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించడం వలన క్రీడా స్ఫూర్తి లభిస్తుందని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం ప్రాంతంలోని రెయిన్బో స్కూల్లో మూడవ క్రీడా వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ రాజకీయ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌకుట్ల అనంత్ రెడ్డి, చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, ప్రిన్సిపల్ షాలిని, అలాగే ఉపాధ్యాయ సిబ్బందికి ఐదో వార్షికోత్సవంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి క్రీడోత్సవాలు పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని, క్రమశిక్షణను, ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్య సిబ్బందిని, ఉపాధ్యాయులు, పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు

## కాంగ్రెస్ నాయకురాలు ఎం యాదమ్మ యాదవ్ భర్త ఎం నర్సింహ్మా యాదవ్ మృతి



బుద్వేల్, జనవరి 3 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ కాంగ్రెస్ నాయకురాలు ఏం యాదమ్మ యాదవ్ భర్త ఎం నర్సింహ్మా యాదవ్ శుక్రవారం రాత్రి అనారోగ్యం తో మృతి చెం దారు. ఆయన కు భార్య ఎం యాదమ్మ యాదవ్ తో పాటు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నర్సింహ్మా యాదవ్ మరణవార్త గురించి తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు టి.అంజన్ కుమార్ గౌడ్, టి.ప్రేందాస్ గౌడ్, వై.శ్రీధర్, పి.సుదాకరౌడ్, ఎ మాధవరెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి , ఎ సదాలక్ష్మీ, ఎం కొమురయ్యలతో పాటు కవి, గాయకుడు ఎం మహాత్మారావు తదితరులు రాజేంద్రనగర్ లోని ఎం యాదమ్మ యాదవ్ నివాసానికి చేరుకుని నర్సింహ్మా యాదవ్ బౌతిక కాయం పై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. రాజేంద్రనగర్ శ్మశానవాటిక లో శనివారం నర్సింహ్మా యాదవ్ అంత్యక్రియలు జరిగాయి.




## విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం వసతులు కల్పించాలి: ఈటెల రాజేందర్, బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం ) జనవరి 03 ( నమస్తే ఉదయం ):- విశ్రాంత ఉద్యోగులు సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు అన్నారు. శనివారం ఎన్ఎఫ్సీ, డీఏఈ రిటైర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ లు పాల్గొని సంఘాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీల రాజేందర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ, దేశ సేవలో కీలక పాత్ర పోషించి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సంక్షేమం కోసం ఇలాంటి సంఘాలు ఏర్పడటం అభినందనీయమని అన్నారు. విశ్రాంత ఉద్యోగుల అనుభవం సమాజానికి ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంఎల్సీ జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం. నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఆర్. చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్గా కె.పీ. సావంత్, ప్రధాన కార్యదర్శి ఎం.బి. సంపత్ కుమార్, అడ్వైజర్స్ కమిటీలో డా. ఎస్. గోవర్ధన్ రావు, డా. విజయ్ రావు, ఆర్.బి. యాదవ్, మురుగయ్య, నరసింహ చారి, లక్ష్మణ రావు, బాలాజీ రావు సభ్యులుగా కొనసాగుతున్నట్లు సంఘం అధ్యక్షులు తెలిపారు.


# రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేయవద్దు

### బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి



బుద్వేల్, జనవరి 3 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేస్తు కొం తబాగాన్ని హైదరాబాద్ జిల్లాలో, మరి కొంత బాగాన్ని సైబరాబాద్ ప్రాంతంలో కలపాలని చూస్తున్నారని, అలా కాకుండ రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మొత్తంగా సైబరాబాద్ పరిధిలోనే ఉంచాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం శివరాంపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైతం హైదరాబాద్ జిల్లాలో కాకుండ రంగారెడ్డి జిల్లా లోనే ఉంచాలన్నారు. అందుకోసం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పోరాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి నడుస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ జిల్లాలో, గ్రేటర్ హైదరాబాద్ లో కలుపుతున్న ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. గ్రేటర్ విషయానికి వస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే జోన్లను, సర్కిళ్లను, డివిజన్లను సైబరాబాద్ పరిధిలోనే ఉంచాలన్నారు. పోలీస్ డివిజన్లను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోనే ఉంచాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైతం రంగారెడ్డి జిల్లాలోనే ఉండేటట్లు చూడాలన్నారు. అలా కాకుండ హైదరాబాద్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని కలుపుతామంటే ఊరుకునేది లేదని, అన్ని పార్టీల తో కలసి జేఏసీ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. జీహెచ్ఎంసీ ని వస్తరించి ఏర్పాటు చేసిన 300 డివిజన్లను ఇష్టానుసారంగా చేశారని, వాటిలో ఎలాంటి నిబంధనలను పాటించలేదన్నారు. అత్తాపూర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన మైలార్దేవుపల్లి డివిజన్ లో మైలార్దేవుపల్లి బస్తీ లేదని, కాటేదాన్ డివిజన్ లో కాటేదాన్ ప్రాంతం లేదన్నారు. మైసూర్ పాక్ లో మైసూర్ లేనట్లు ఇక్కడి డివిజన్లు ఉన్నాయన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్లు ఇష్టానుసారంగా ఉన్నాయన్నారు. రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లను హైదరాబాద్ పరిధిలోకి తీసుకురావడం వల్ల ఈ ప్రాంతంలో మజ్లిస్ పార్టీ తప్ప వేరే పార్టీలు మేయర్ పదవిని చేజిక్కించుకోలేవన్నారు. పన్నులు కట్టేది రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రాంత వాసులు అయితే నిధులు మాత్రం హైదరాబాద్ లో ఖర్చు చేసే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాలోనే ఉండాలన్నారు. ఇప్పటికే రాజేంద్రనగర్ కు మంజూరైన డిగ్రీ కళాశాల మరో ప్రాంతానికి తీసుకువెళ్లారని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం గచ్చిబౌలి కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. గచ్చిబౌళి నుంచి శంషాబాద్ వరకు మంజూరైన మెట్రో ను రద్దు చేశారని ఆరోపించారు. వీటన్నింటికోసం బీఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీల తో కలసి పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్యమంత్రి తో మాట్లాడి రాజేంద్రనగర్ ఉనికిని కాపాడటానికి ప్రయత్నం చేయాలన్నారు. ఒక వేళ ఇవన్ని ప్రభుత్వం మంచిగా చేస్తుందనిపిస్తే కాంగ్రెస్ లో ఉన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రభుత్వం చేసేది మంచిదే అని అయినా చెప్పాలన్నారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్, నాయకులు కొత్త రాజశేఖర్ రెడ్డి, సదాల వెంకట్ రెడ్డి , పి.జీవన్ దాస్, గుమ్మడి కుమార్, బద్దం శ్రీకాంత్ రెడ్డి , నోముల రాము యాదవ్, నయీమ్, జహీరుద్దీన్, ఎడ్లకాడి సూర్యం, వీర్లపల్లి నవీన్, లక్ష్మీరాజ్, సరిత, పి.మనోహర్, సరికొండ దుర్గేశ్, చిరంజీవి, పుంజాల సాయి గౌడ్, ఎస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. రాజశేఖర్ రెడ్డి, సదాల వెంకట్ రెడ్డి, పి.జీవన్ దాస్, గుమ్మడి కుమార్, బద్దం శ్రీకాంత్ రెడ్డి , నోముల రాము యాదవ్, నయీమ్, జహీరుద్దీన్, ఎడ్లకాడి సూర్యం, వీర్లపల్లి నవీన్, లక్ష్మీరాజ్, సరిత, పి.మనోహర్, సరికొండ దుర్గేశ్, చిరంజీవి, పుంజాల సాయి గౌడ్, ఎస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ సర్కిల్లో మౌలిక సదుపాయాల కల్పన కు కృషి



బుద్వేల్, జనవరి 3 (నమస్తే ఉదయం) : అత్తాపూర్ సర్కిల్ లో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పన కు ప్రత్యేక శ్రద తీసుకుంటున్నట్లు డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య తెలిపారు. అతా పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన అనారోగ్య కారణాల వల్ల రెండు మూడు రోజులుగా కార్యాలయానికి రాలేదు. శనివారం ఆయన రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం పై అంతస్థులో తన చాంబర్ లో బాధ్యతలను నిర్వర్తించారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్, హైదర్గూడ, సులేమాన్ నగర్, శాస్త్రీపురం, మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లలో పర్యటించడం జరిగిందని, ఆ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733